# SENIOR CITIZEN WELFARE ASSOCIATION.

## సమావేశ  చర్చలు, ప్రతిపాదలు మరియు తీర్మానాలు.

### సంఘ 37వ సర్వసభ్య సమావేశ నివేదిక.

**తేది మరియు సమయం:** 09 సెప్టెంబర్ 2025, సాయంత్రం 5:00 గంటలకు.

**స్థలం:** సీనియర్ సిటిజన్ భవన సమావేశ మందిరం.

సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం యొక్క 37వ సర్వసభ్య సమావేశం, తేది 09 సెప్టెంబర్ 2025న సాయంత్రం 5:00 గంటలకు, సీనియర్ సిటిజన్ భవన సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది. ముందుగా నిర్ణయించిన ప్రకారం, ఈ క్రింది చర్చలు, కృతజ్ఞతాభినందనలు మరియు తీర్మానాలు సభ్యుల సమక్షంలో ప్రవేశపెట్టబడి, వారిచే ఆమోదించబడ్డాయి.

1. **స్వాగతోపన్యాసం:**

సంఘ ప్రధాన కార్యదర్శి, శ్రీ వి. నరసింహారావు గారు, ఈ 37వ సమావేశానికి విచ్చేసిన సీనియర్ సిటిజన్ సభ్యులందరికీ ఆత్మీయ స్వాగతం పలికారు.

2. **వేదిక పైకి ఆహ్వానం:**

ప్రధాన కార్యదర్శి గారు, కార్యవర్గ సభ్యులను వేదికపైకి సాదరంగా ఆహ్వానించారు.

3. **నూతన సభ్యుల పరిచయం:**

ఇద్దరు నూతన సభ్యులు, శ్రీ వై. వి. చలపతి రావు గారిని మరియు శ్రీ పెంటా రెడ్డి గారిని, సభ్యులందరూ చప్పట్లతో సంఘంలోకి ఘనంగా స్వాగతించారు.

అనంతరం, నూతన సభ్యులిరువురూ తమను తాము క్లుప్తంగా పరిచయం చేసుకున్నారు.

4. **జన్మదిన సత్కారాలు – సెప్టెంబర్:**

సెప్టెంబర్ మాసంలో జన్మదినం జరుపుకుంటున్న ఈ క్రింది సభ్యులను శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు:

- శ్రీ వి. వేణు మోహన రావు గారు – 09/09/1956
- శ్రీ వై. వి. చలపతి రావు గారు – 09/09/1956
- డా. కె. సుబ్బారావు గారు – 15/09/1950

సమావేశానికి ఉపస్థితులు కాలేకపోయినప్పటికీ, పరోక్షంగా కరతాళ ధ్వనులతో అభినందనలు అందుకున్న సభ్యులు:

- శ్రీ ఒ. యం. కవి గారు – 01/09/1963
- శ్రీ కొమిరిశెట్టి విజయ్ కుమార్ గారు – 02/09/1954
- శ్రీ కె. లక్ష్మీనారాయణ గారు – 02/09/1954
- శ్రీ ఉదయ్ కుమార్ టెల్కర్ గారు – 18/09/1953
- శ్రీ ఎన్. గోపాల్ గారు – 21/09/1956
- శ్రీ హనుమంత రావు గారు – 23/09/1950

5. **చిట్ ఫండ్ – 3వ సిరీస్, 5వ చిట్:**

ఈ చిట్ డ్రాను శ్రీ కె. పాండురంగయ్య గారు మరియు శ్రీ జి. వెంకటేశ్వర రావు గారు సంయుక్తంగా నిర్వహించారు.

- ఈ లక్కీ డ్రా విజేతగా శ్రీ డి. సుధాకర్ గారు నిలిచారు.

6. **ఆరోగ్య అవగాహన సదస్సు:**

డా. సి. మాణిక్ ప్రభు గారు వయోవృద్ధులలో ప్రోస్టేట్ ఆరోగ్యంపై ఒక విలువైన ఉపన్యాసం ఇచ్చారు. దాని నివారణ చర్యలు మరియు ప్రయోజనకరమైన వ్యాయామాలను చక్కగా వివరించారు.

7. **అధ్యక్షుని ప్రసంగం మరియు కృతజ్ఞతాభినందనలు:**

అధ్యక్షులు  సభ్యుల సమిష్టి కృషికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఈ క్రింది కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు ఆయా కార్యక్రమాలలో భాగం పంచుకున్న సభ్యులందరినీ మనసారా అభినందించారు:

- 15 ఆగస్టు 2025న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దిగ్విజయంగా నిర్వహించినందుకు,
- సెప్టెంబర్ 5, 2025న ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఒక చిరస్మరణీయ వేడుకగా జరిపినందుకు.
- కాలనీ మాజీ అధ్యక్షుడు శ్రీ నరసింహారెడ్డి గారి సన్మాన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినందుకు,
- శ్రీ టి. వెంకులు గౌడ్ గారిని పరామర్శించి, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించినందుకు,
- స్వల్ప అస్థిభంగంతో (hairline fracture) కోలుకుంటున్న శ్రీ పి. భాస్కర్ గారిని పరామర్శించినందుకు,
- శ్రీ బి. మారుతీరామ్ గారి కుమారుడు శ్రీ సాయిరాం వివాహానంతరం, వారి నివాసంలో జరిగిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించినందుకు,

అధ్యక్షులు ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## 8. ప్రత్యేక కృతజ్ఞతలు:

- సంఘానికి క్యారమ్ బోర్డ్ సెట్‌ను ప్రాయోజితం చేసినందుకు శ్రీ బి. శ్రీనివాస రావు గారికి అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు.
- శస్త్రచికిత్సకు ముందు, యశోదా ఆసుపత్రిలో ఉన్న శ్రీ వల్లమాని సత్యనారాయణ మూర్తి గారిని పరామర్శించి, సంఘం తరఫున ధైర్యం చెప్పినందుకు శ్రీ పి. భాస్కర్ గారిని ప్రత్యేకంగా అభినందించారు.
- తమ తమ ఫోన్ లలో ఛాయాచిత్రాలను తీసి, సంఘ వాట్సాప్ సమూహంలో పంచుతూ, వాటిని సంఘం యొక్క వెబ్ సైట్ (scwahtc.co.in) లో పొందుపరచడానికి సహాయపడుతున్న సభ్యులందరికీ అధ్యక్షులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 9. విరాళాల కోసం విజ్ఞప్తి:

1 జనవరి 2024 తర్వాత సంఘంలో చేరి, ఇంతవరకు విరాళం అందించని సభ్యులు, దయచేసి అక్టోబర్ 2025 నాటికి కనీసం ₹3,800 (లేదా అంతకంటే ఎక్కువ) విరాళంగా అందించవలసిందిగా సవినయంగా కోరడమైనది. ఈ విరాళాలు సీనియర్ సిటిజన్ సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి ఎంతగానో దోహద పడతాయని అధ్యక్షులు తెలియజేశారు. తక్షణం స్పందించి రూ.2000/- అందజేసిన డా. కె. సుబ్బారావు గారిని అధ్యక్షులు అభినందించారు. ఇంకా కొంత సొమ్మును వచ్చేనెలలో అందజేస్తానన్నారు.

## 10. కథల పోటీ:

ఇది ఫుడ్స్ వారు సీనియర్ సిటిజన్ సభ్యులకు చిన్న కథల పోటీని ఏర్పాటు చేశారని అధ్యక్షులు తెలియజేశారు. కాబట్టి, ఔత్సాహికులైన సీనియర్ సిటిజన్ సభ్యులు తమ జీవితానుభవాలతో మరియు విజ్ఞానంతో కథలను రచించి, యువతరానికి స్ఫూర్తినివ్వాలని ప్రోత్సహించారు.

- **పదాల పరిమితి**: 1,000 పదాలు మించకుండా
- **చివరి తేది**: 31 అక్టోబర్ 2025
- **భాషలు**: తెలుగు లేదా హిందీ లేదా ఆంగ్లం.
- **సమర్పణ**: వాట్సాప్ లేదా ఇమెయిల్ ద్వారా పంపవచ్చు (వివరాలు సమూహంలో పంచుకోబడ్డాయి).
- **నమోదు**: తప్పనిసరి (పూర్తిగా ఉచితం).
- 101 బహుమతులు అందించబడతాయి మరియు ఎంపిక చేసిన కథలు పత్రికలలో ప్రచురించబడతాయి.
- మరిన్ని వివరాలకు, సభ్యులు వాట్సాప్ ద్వారా కుమారి జ్యోతిని సంప్రదించగలరు – 8125690645.

## 11. అధ్యక్షుని సందేశం:

అధ్యక్షులు ఆలోచనాత్మకమైన సందేశాన్ని పంచుకున్నారు: *"సభ్యులందరూ పెన్సిల్ మరియు రబ్బరులా ఉండండి. పెన్సిల్ (మీరు) చేసిన తప్పులను రబ్బరు (మీ స్నేహితుడు) సరిదిద్దగలడు. కానీ పెన్ను (అహంకారి) దిద్దుబాటుకు అవకాశం ఇవ్వకుండా శాశ్వతమైన మరకలను ఏర్పరుస్తుంది. వాటిని దిద్దడానికి అవకాశంకూడా ఇవ్వదు."*

ఇంకా ఇలా అన్నారు: *"మనం ఒకసారి ఇతరులను గాయపరిస్తే, ఎన్ని క్షమాపణలు చెప్పినా, గాయం పూర్తిగా మాని, అసలైన సామరస్యం, సుహృద్భావం, సౌహార్ద్రత పూర్తిగా తిరిగి రాకపోవచ్చు. ముడతలు చేసిన కాగితం మళ్ళీ తన పూర్వపు నునుపుదనాన్ని సంతరించుకోనట్లే, ఒకరిద్వారా గాయ పడ్డ మనసు తిరిగి అతనిపట్ల పూర్వపు స్థితిని కలిగి ఉండలేదు. అందువల్ల, మనం ఇతరులతో వ్యవహరించేటప్పుడు, మన చర్యలు ఆలోచనాత్మకంగా మరియు విజ్ఞతతో, వివేకంతో కూడి ఉండాలి."*

## 12. అల్పాహారం:

తమ జన్మదినం సందర్భంగా, శ్రీ వి. వేణు మోహన్ రావు గారు మరియు శ్రీ వై. వి. చలపతి రావు గారు సభ్యులందరికీ అల్పాహారం మరియు మిఠాయిలను అందించారు.

## 13. వందన సమర్పణ:

శ్రీ వి. నరసింహారావు గారు ప్రతిపాదించిన వందన సమర్పణతో సమావేశం సఫలమై ముగిసింది.